క్లుప్తంగా

ఘనంగా ఆలయ వార్షికోత్సవం


పైడితల్లి అమ్మవారు

వీరఘట్టం: వీరఘట్టం గ్రామదేవత పైడితల్లి అమ్మవారి ఆలయ 23వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారి దర్శనానికి శుక్రవారం భక్తులు పోటెత్తారు. 2002లో వైశాఖ శుద్ధ తదియ నాడు ఈ ఆలయ ప్రతిష్ఠ జరిగిందని, యజ్ఞకర్త ఎస్.వి.ఎల్.ఎన్ శర్మయాజీ తెలిపారు. ఆరోజు నుంచి గత ఇరవై రెండేళ్లుగా అమ్మవారికి నిత్యపూజా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

నిర్దేశిత కొలతల్లో పనిచేస్తే రోజుకు రూ.300

రేగిడి: నిర్దేశిత కొలతల ప్రకారం పనులు చేస్తే రోజుకు రూ.300 లభిస్తుందని ఏపీవో ఎస్.హరనాథ్ అన్నారు. మండలంలోని కొమిర, వెంకటాపురం, లక్ష్మీపురం, ఆడవరం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఎండలు రోజురోజుకూ ఎక్కువవుతున్నాయని, వేతనదారులు వడదెబ్బ బారినపడకుండా జాగ్రత్త వహించాలన్నారు. చల్లగా ఉన్న సమయంలో రోజుకు రెండు పూటలా పనులు చేయాలన్నారు. పని ప్రదేశంలో చలువ పందిళ్లు, టెంట్లు ఏర్పాటు చేసుకుని, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

ఆయుర్వేదం ఆరోగ్యానికి శ్రేయస్కరం


వైద్య శిబిరానికి వచ్చిన వారితో ఆయుర్వేద వైద్యాధికారి సునీల్‌కుమార్

రేగిడి: ఆయుర్వేదం ఆరోగ్యానికి శ్రేయస్కరమని ఖండ్యాం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి సునీల్‌కుమార్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని ఖండ్యాం గ్రామంలో జోన్–1 ఆర్‌జేడీ శేఖర్ పర్యవేక్షణలో ఆయుర్వేద వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. శిబిరానికి హాజరైన మహిళలకు వైద్య తనిఖీలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా ఆయుర్వేద మందులు అందజేశారు. ప్రతిఒక్కరూ మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, మనం తినే రోజువారీ ఆహారంలో పౌష్టికాహారం ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు బి.ప్రసాద్, బి.చక్రధర్, సింహాచలం, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం చూసి

ఓటేయండి

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి


ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచిని వివరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పాముల పుష్పశ్రీవాణి

కురుపాం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం చూసి ఓటేయాలని వైఎస్సార్ సీపీ కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి కోరారు. మండల కేంద్రంలోని శివ్వన్నపేటలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమెకు అక్కడి ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆమె రాష్ట్రంలో ఈ ఐదేళ్లలో జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. గతంలోని టీడీపీ పాలనకు ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు స్పష్టమైన తేడా ఉందని, అందరూ గమనించాలన్నారు. అన్నిప్రాంతాలు, అన్నివర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేశారన్నారు. ప్రతీ గ్రామంలో ఏర్పాటు చేసిన సచివాలయం ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు అందించారని, అలాగే గ్రామీణులకు మౌలిక సదుపాయాలు అందించే అభివృద్ధి పనులు చేశారన్నారు. వీటితో పాటు వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల వద్దకే రూపాయి అవినీతి లేకుండా సంక్షేమ పథకాలు అందించారన్నారు. ప్రధానంగా కురుపాం మండల కేంద్రంలో ఓ గిరిజన ఇంజినీరింగ్ కళాశాల నిర్మాణం, ఆస్పత్రి అదనపు గదులు నిర్మించారన్నారు. ఎంతోమందికి సంక్షేమ పథకాల రూపంలో రూ.లక్షల్లో లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. మోసపూరిత హామీలతో ఓట్లు కోసం వస్తున్న టీడీపీ కూటమి నేతలు నమ్మవద్దని, మనకు మంచి చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు రెండూ ఫ్యాన్ గుర్తుకే వేసి, ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా తనూజారాణిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో కురుపాం గ్రామ సర్పంచ్ గార్ల సుజాత, ఎంపీపీ పద్మావతి, జెడ్పీటీసీ సుజాత, ఎంపీటీసీలు వెలమల బంగారునాయుడు, స్వామియాజులు, సంతోషిరాణి తదితరులు పాల్గొన్నారు.

నిర్ణయాధికారం 'ఆమె'దే..!


ఓటు వేసేందుకు క్యూలైన్‌లో వేచి ఉన్న గిరిజన మహిళా ఓటర్లు(ఫైల్)

నియోజకవర్గం పేరు: కురుపాం(ఎస్టీ)
మండలాలు: ఐదు(కురుపాం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, కొమరాడ, గరుగుబిల్లి)
పంచాయతీలు: 137
మొత్తం ఓటర్లు: 1,94,114
పురుష ఓటర్లు: 94,336
మహిళా ఓటర్లు: 99,736
థర్డ్ జెండర్: 42
పోలింగ్ కేంద్రాలు: 268
సమస్యాత్మక కేంద్రాలు: 39
ఎన్నికల బరిలో ప్రధాన పార్టీలు: వైఎస్సార్ సీపీ, టీడీపీ, సీపీఎం

- ఎన్నికల్లో విజేతల నిర్ణేతలు మహిళలే
- కురుపాం నియోజకవర్గంలో 1,94,114 మంది ఓటర్లు
- పురుష ఓటర్ల కన్నా 5,400 మంది అధికంగా మహిళా ఓటర్లు


కురుపాం:

నియోజకవర్గ ఎమ్మెల్యే గెలుపును నిర్ణయించడంలో ఇక్కడి గిరిజన మహిళా ఓటర్లదే కీలక పాత్ర. పురుష ఓటర్ల కన్నా మహిళా ఓటర్లే అధికంగా ఉండడం దీనికి ప్రధాన కారణం కాగా నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎవరు పోటీ చేసినా వారి విజయానికి ఇక్కడున్న మహిళలను ప్రసన్నం చేసుకోవాల్సిందే. 1962లో మొట్టమొదటిసారిగా నాగూరు నియోజకవర్గం ఏర్పడగా, ఆ తర్వాత 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా నాగూరు కాకుండా కురుపాంను నియోజకవర్గంగా ప్రకటించారు. కురుపాం నియోజకవర్గంలో మొత్తం ఐదు మండలాలు ఉండగా, వాటిలో కురుపాం, జియ్యమ్మవలస, కొమరాడ, గరుగుబిల్లి, జియ్యమ్మవలస ఉన్నాయి. ఈ నెల 13వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో తాజాగా విడుదలైన ఓటర్ల జాబితా ప్రకారం నియోజకవర్గంలో మొత్తం 1,94,114 మంది ఓటర్లు ఉండగా, పురుష ఓటర్ల కన్నా 5,400 మంది అధికంగా ఉండడం గమనార్హం.

వైఎస్సార్ సీపీ హయాంలో అభివృద్ధి జోరు..

కొన్ని దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ఐదేళ్ల పాలనలో ఎన్నడూ చూడని విధంగా అభివృద్ధి జరిగింది. ఓ వైపు 1350 కోట్ల నిధులతో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణంతో పాటు ప్రజల మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యమిస్తూ ప్రతీ గ్రామంలో తాగునీరు, విద్యుత్, సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం చేపట్టారు. మరోవైపు 1700 కోట్ల మేర నియోజకవర్గంలోని ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరింది. అప్పటి టీడీపీ పాలనకు ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనిస్తున్న ప్రజలు మళ్లీ మళ్లీ ఈ నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీకే పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని, ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా బరిలో ఉన్న పాముల పుష్పశ్రీవాణికి హ్యాట్రిక్ విజయం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

మండలం పేరు	పంచాయతీలు	పోలింగ్ కేంద్రాలు	పురుష ఓటర్లు	మహిళా ఓటర్లు	థర్డ్ జెండర్	మొత్తం ఓటర్లు
కురుపాం	23	48	16,966	18,237	12	35,215
జి.ఎల్.పురం	27	52	16,097	18,852	16	34,965
జి.ఎం.వలస	31	59	21,939	22,187	08	44,134
కొమరాడ	31	60	19,879	21,203	06	41,088
గరుగుబిల్లి	25	49	19,455	19,257	0	38,712



జగనన్నతోనే పేదలకు మేలు


వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కళావతితో పాటు ఎన్నికల ప్రచారంలో స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రజలు

- ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టండి
- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వాసరాయి కళావతి
- అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు

పాలకొండ రూరల్: అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ సువర్ణ పాలన అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని, సీఎం జగనన్నను ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వదించాలని ఆ పార్టీ పాలకొండ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వాసరాయి కళావతి కోరారు. మండలంలోని గోపాలపురం, ఓని, కొత్తఊరు, డెప్పిగూడ గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంక్షేమ పాలన కొనసాగించేందుకు ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా తనూజారాణిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కుట్రలతో కూటమి కట్టిన పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ప్రతీ గడపలో ఎమ్మెల్యే అభ్యర్థి కళావతిని ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించింది. జగనన్న నినాదంతో గ్రామాలు మార్మోగాయి. కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మాళి భాను, వైస్ ఎంపీపీలు కనపాక సూర్యప్రకాష్, వాకముడి అనిల్‌కుమార్, సర్పంచ్‌లు కనపాక రవణమ్మ, గోగుల కళ్యాణి, ఎస్.విజయకుమార్, పార్టీ నాయకులు వారాడ దుర్గారావు, చంద్రశేఖర్, సవిరిగాన కృష్ణ, మాచర్ల రమణ, బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నల్లి శివప్రసాద్, మజ్జి నవీన్‌కుమార్, గవర ప్రవీణ్‌కుమార్, గొర్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


గోపాలపురంలో ఎమ్మెల్యే అభ్యర్థి కళావతిని ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న వృద్ధురాలు

పేదల పక్షపాతి జగనన్న

పాలకొండ: పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అందించిన సీఎం జగనన్న పేదల పక్షపాతి అని వైఎస్సార్‌సీపీ పాలకొండ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వాసరాయి కళావతి అన్నారు. మండలంలోని కొండాపురంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ గ్రామంలోని అన్ని వీధుల్లో తిరిగారు. జగనన్న అందించిన సంక్షేమాన్ని వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మళ్లీ సీఎంను చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎంపీపీ బి.భాను, పార్టీ నాయకులు శాసుబిల్లి జనార్దన రావు, వాకముడి అనిల్‌కుమార్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక


అనిల్‌కు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వీరఘట్టం: వైఎస్సార్‌సీపీలోకి వలసలు రోజురోజుకు పెరుగుతున్నాయి. వీరఘట్టం పట్టణంలోని రెల్లివీధికి చెందిన సొండి అనిల్‌తో పాటు మరో పది కుటుంబాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీ గెలుపుకోసం పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు భోగి మణి, జలమూరు అమర్‌నాథ్, శంభాన శ్రీను, చుక్కా శ్రీను తదితరులున్నారు.

సేవలే గుర్తింపునిస్తాయి


జైళ్ల శాఖ అధికారి కృష్ణారావును సన్మానిస్తున్న సబ్ జైల్ సిబ్బంది

పాలకొండ రూరల్: విధి నిర్వహణలో అందించిన సేవలే ఉద్యోగికి గుర్తింపునిస్తాయని సబ్‌జైల్ సూపరింటెండెంట్ బి.జోగులు అన్నారు. స్థానిక సబ్‌జైల్‌ను జిల్లా జైళ్ల శాఖ అధికారి బి.కృష్ణారావు శుక్రవారం సందర్శించారు. జైల్ రికార్డులను పరిశీలించి, ఖైదీలతో మాట్లాడారు. అనంతరం జైల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈనెల 31న జిల్లా జైళ్ల శాఖ అధికారి కృష్ణారావు ఉద్యోగ విరమణ పొందనుండడంతో సబ్ జైల్ సిబ్బంది ఆయన్ను ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

బొబ్బిలి: స్థానిక ప్రభుత్వ ఐటీఐలో 2024 విద్యా సంవత్సరంలో చేరేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి.వి.రమణారావు ఓ ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఈ నెల 9 నుంచి 10వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, మరిన్ని వివరాలకు ఐటీఐని సంప్రదించాలని కోరారు.

రాజాం సిటీ: స్థానిక ప్రభుత్వ ఐటీఐలో వివిధ ట్రేడుల్లో సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ వి.భాస్కరరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, డ్రాఫ్ట్స్‌మన్, సివిల్ వంటి కోర్సులతో పాటు కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రొగ్రామింగ్ అసిస్టెంట్, డీజిల్ మెకానిక్ వంటి ఏడాది కోర్సుల్లో చేరేందుకు అవకాశం ఉందన్నారు. ఆసక్తి ఉన్న వారు జూన్ 10వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు 9000096048, 8309438446, 9959502238ను సంప్రదించాలని కోరారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపాలి


మాట్లాడుతున్న ప్రకృతి వ్యవసాయం రీజనల్ కో–ఆర్డినేటర్ కృష్ణారావు

గరుగుబిల్లి: ప్రకృతి వ్యవసాయం చేసేందుకు రైతులు ఆసక్తి కనబరచాలని ప్రకృతి వ్యవసాయం రీజనల్ ప్రాజెక్ట్ కో–ఆర్డినేటర్ వి.కృష్ణారావు అన్నారు. మండలంలోని తోటపల్లి జట్టు ట్రస్ట్ ప్రాంగణంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో శుక్రవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిలోని సకల జీవరాశులు మనుగడను సాగించాలంటే ప్రతిఒక్కరూ ప్రకృతి వ్యవసాయ విధానాన్ని అవలంబించాలన్నారు. ప్రకృతి వ్యవసాయంలో సహజ ఎరువులు వాడడం ద్వారా ఆరోగ్యవంతమైన పంట చేతికి రావడంతో పాటు పర్యావరణ కాలుష్యం తగ్గించవచ్చన్నారు. అలాగే పెట్టుబడి ఖర్చు తగ్గి అధిక ఆదాయం వస్తుందన్నారు. జిల్లా డీపీఎం పి.షణ్ముఖరాజు మాట్లాడుతూ రానున్న ఖరీఫ్ సీజన్‌లో ప్రతీ రైతు ఎకరానికి 10 నుంచి 15 కిలోల నవధాన్యాలు వేసుకుని, నేలను సారవంతం చేసుకోవాలని తెలిపారు. నవధాన్యాల సాగు ద్వారా సూక్ష్మ, స్థూల పోషకాలు నేలకు అంది, పంటలు బాగా పండుతాయన్నారు. కార్యక్రమంలో జట్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రహరాజ్ పాల్గొన్నారు.


గరుగుబిల్లి: సుంకిలో ఈవీఎంలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయడాన్ని తెలియజేస్తున్న వైఎస్సార్ సీపీ కార్యకర్తలు


గరుగుబిల్లి: కొత్తూరులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేత ధనుంజయరావు


వీరఘట్టం: విక్రమపురంలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ మాచర్ల మహేష్, వెంకటరమణ, తదితరులు


వీరఘట్టం: రేగులపాడులో ఎమ్మెల్యే కళావతికి మద్దతుగా ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


వీరఘట్టం: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రచారం


పాలకొండ: పట్టణంలోని 4వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సంక్షేమ పాలనకే మన ఓటు

సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి నేటి సాయంత్రంతో తెరపడనుండడంతో అభ్యర్థులు ప్రచారంలో స్పీడ్ పెంచారు. పాలకొండ, కురుపాం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుక్రవారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పాలన అందించిన సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలని, మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండో ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. – సాక్షి నెట్‌వర్క్


సీతంపేట: మండల కేంద్రంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


సీతంపేట: మండల కేంద్రంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


భామిని: బాలేరులో ఇంటింట ప్రచారం చేస్తున్న నాయకులు


భామిని: అనంతగిరిలో వైఎస్సార్‌సీపీ పాలకొండ ఎమ్మెల్యే అభ్యర్థి కళావతికి మద్దతుగా నినాదాలు చేస్తున్న కార్యకర్తలు


పాలకొండ రూరల్: బాసూరులో ఇంటింట ప్రచారం చేస్తున్న సర్పంచ్ మల్లేశ్వరమ్మ, తదితరులు


పాలకొండ రూరల్: బుక్కూరులో నమూనా ఈవీఎంపై ఫ్యాన్ గుర్తుపై ఓటువేయాలంటూ అవగాహన కల్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు